
# మోటోడు

గణం గోపాలరావు



నల్లని తారు రోడ్డు మీద తెల్లని బస్సు వర్రున ముందుకు దూసుకు పోతూంది. ఎముకలు కొరికే చలిగాలి రివ్వున లోపలికి దూరి ప్రయాణీకులని కొరుక్కు తింటూంది. చెవులకు మఫ్లర్ గట్టిగా చుట్టి, కోటు కాలర్ మెడ చుట్టూ పైకి లేపి, సిగరెట్టు వెలిగించుకున్నాను. గట్టిగా మూడు దమ్ములు లాగేసరికి గుండె వేడెక్కి చెవులను వెచ్చబరిచింది.

ఏదో పల్లెటూరు కాబోలు, బస్సు కీచుమని శబ్దం చేసుకుంటూ ఆగింది. కొంతమంది దిగారు, కొంతమంది ఎక్కారు. సీతాకోక చిలుకలా సింగారించుకున్న ఒక యువతి అందానికి నిర్వచనం నన్నే చెప్పుకోవాలి అన్నంత ధీమాతో బస్సునంతా ఒకమారు కలయజూచి, నా వెనక సీటులో ఆసీనురాలయింది. బాగా పైకి లేపిన ఉంగరాల జుట్టుతో, సన్నని మీసకట్టుతో, జీవకళ ఉట్టిపడే కళ్లతో, సూట్ కేసుతో, పెదాల మధ్య ఇరికించిన ఖరీదైన సిగరెట్టు పొగ గుప్పు గుప్పులతో, ఫుల్ సూటులో ఉన్న ఒక యువకుడు ఠీవిగా వచ్చి సీతాకోక చిలుక వెనక సీటులో కూర్చున్నాడు. సిల్కు జుబ్బాలో దాగిన తోరపు బొజ్జతో, గార పళ్లతో, గున్న ఏనుగులా గునగున నడుస్తూ వచ్చి నా పక్కన బైఠాయించాడో అరవై ఏళ్ల వ్యక్తి. ఇంకా ఎక్కారు వారెవరూ నన్ను ఆకర్షించలేదు. బస్సు కదులుతూ ఉండగా ఒక పదిహేనేళ్ల కుర్రాడు స్పీడుగా పరుగెత్తి బస్సులోకి రివ్వున దూసుకు వచ్చే గాలిలా లోపలికి జొరబడ్డాడు. ఎన్నాళ్ల నుండో తైల సంస్కారం లేక, ఇప్పుడిప్పుడే నూనె నీళ్లు కలిపి పెట్టి బలవంతంగా వంచిన జుట్టు. పైన మొండిచేతుల చొక్కా. అదే గుడ్డ లాగు. భుజాన చవక రకం టవెల్. కాళ్లకు పాత చెప్పులు. చేతిలో చిన్న సంచీ. వెనక సీట్లు ఖాళీ లేనందు వల్ల గబగబ వెళ్లి ముందు సీటులో కూర్చున్నాడు.

ఎవరో కేకవేయగా ఉన్నట్టుండి బస్సు వెనక్కి నడవసాగింది. అలా వంద గజాలు సాగి ఆగిపోయింది. ఇంత పెద్ద బస్సును నిలుచున్న చోటికే రప్పించుకున్న మగ ధీరుడెవ్వడా అని కిటికీ లోంచి బయటికి చూశాను. చూడగానే ఖరీదైన జీవితం అనుభవిస్తున్నాడనిపించే ఒక లావుపాటి పెద్దమనిషి, అతని వెంట ఒక స్త్రీ బస్సు ఎక్కారు. కండక్టర్ "రండి, సార్! రండి" అంటూ వినయంగా అతని చేతిలోని సంచీ అందుకొని పరుగులాంటి నడకతో ముందు సీటు దగ్గరికి వెళ్లి కుర్రాణ్ణి లేపి వారికి సీటు చేశాడు. వారి పక్కన మరో మనిషికి చోటు ఉన్నా వాణ్ణి కూర్చొనివ్వలేదు.

తరవాత తెలిసింది. ఆయన బస్సు ఓనరట. ఆమె ఆయనగారి సతీమణి. వారికి ఇలాంటివి మరో పది బస్సులు ఉన్నాయట. ద్రాక్ష తోటలు చూద్దామని పల్లెకు వస్తే, అడ్డ రోడ్డులో పెద్ద రోడ్డుకు అరమైలు దూరంలో కారు చెడిపోయిందట. డ్రైవర్ని, కారుని అక్కడే వదిలేసి అరమైలు నడిచి వచ్చారట. బాగా అలిసిపోయారు. విశ్రాంతి తీసుకోవాలి. పైగా బస్సు ఓనరు పక్కన ఒక ముష్టి వెధవ కూర్చోవడమా? ఇదీ కథ!

ఆయన మరెవరో అయి ఉంటే పోట్లాడి ఆ కుర్రవాడికి సీటు ఇప్పించే వాణ్ణేమో? ఆయన బస్సు ఓనరు ఆయె మరి! అనువు గాని చోట అధికులమని అభాసపాలు కావడం కంటే, అన్యాయాన్ని సహిస్తూ కళ్లు మూసుకుని కూర్చోవడం మంచిదని హెచ్చరించింది మనసు.

ఆ కుర్రవాణ్ణి చూస్తే ఎందుకో జాలి, వ్యక్తీకరించలేని అభిమానం కలిగాయి. కొందరిని చూడగానే ఎందుకు సదభిప్రాయం కలుగుతుందో, మరి కొందరిని చూడగానే ఎందుకు దురభిప్రాయం కలుగుతుందో వివరించి చెప్పలేము. అంతే!

ఆ కుర్రాడు కూర్చోవడానికి సీటు లేక, బస్సు ఊపులను ఎదుర్కోలేక, పక్క వ్యక్తుల మీద పడుతూ లేస్తూ నానా యాతనా అనుభవిస్తున్నాడు. నేను వాడి బాధ చూచి భరించలేక, నా పక్కన కూర్చున్న తోరపు బొజ్జను కాస్త సర్దుకోమని చెప్పి, నేనూ కాస్త జరిగి వాణ్ణి మా ఇద్దరి మధ్య కూర్చోబెట్టుకున్నాను.

"నీ పేరేమిటోయ్?" అడిగాను పలకరిద్దామని. వాడేదో చెప్పాడు. కాని, నా చూపులు, మనస్సు అక్కడ లేవు. ఉంగరాల జుట్టు యువకుడు పర్సులోంచి ఫెళఫెళలాడే కొత్త నోట్ల మధ్య నుండి ఒక నోటు తీసి కండక్టర్‌కు అందివ్వగా, టిక్కెట్టు, చిల్లర ఇచ్చేసి ముందుకు పోగాడు కండక్టర్.

"ఆఁ ... నీ పేరు ఏమిటన్నావ్?" అన్నాను ఆ అబ్బాయితో, ఎక్కడికి వెళ్లాలో కనుక్కుంటున్న కండక్టర్‌ని, ఏదో చెబుతున్న సీతాకోక చిలుకని ఒక కంట కనిపెడుతూ.

"మోటోడు. అబ్బుడే చెప్పితి, సా!"

"చెప్పావులే. ఏ ఊరు?"


"రావెళ్ళ."

"[illegible] ఏం చేస్తావు?"

నవ్వాడు. "నేను, మా తాత ఇద్దే [illegible] గొర్లకాపలా [illegible] శానా ఇదిప్పగం. ఇంటావా, సా?" అన్నాడు.

చెప్పమన్నట్టు తల ఊపాను. వాడు చెప్పుకుపోతున్నాడు. నేను వింటూనే బస్సు లోని వ్యక్తుల్ని గమనిస్తున్నాను.

ఒక రాత్రి ఏరువాక గొర్రెల కాపరి పక్కనున్న గుబ్బ మామిడి చెట్టు క్రింద ఒక బుట్ట పెట్టేసి కారులో వెళ్ళిపోయాడట ఒక యువకుడు. అది గమనించిన గొర్రెల కాపరి బుట్ట తెరిచి చూడగా, నెల కూడా నిండని బాబు హాయిగా నిద్ర



పోతూ కనిపించాడట. ఆశ్చర్యపోయిన కాపరి కారుకోసం చూశాడట. అది అప్పుడే కనుచూపు మేర దాటి పోయిందట. వెనకా ముందూ ఎవరూ లేని కాపరి ఆ బాబును తెచ్చుకుని పెంచుకున్నాడట. బాబుకు పేరు పెట్టలేదట. మోటు మామిడి చెట్టు క్రింద దొరికాడు కాబట్టి అందరూ 'మోటోడు' అని పిలవసాగారట. అదే పేరు స్థిరపడి పోయింది.

"ఏరా, మోటోడా! టౌనుకేనా? ఏ సినిమాకి?" టిక్కెట్టు కోసి చేతిలో పెడుతూ వాడు వెళ్ళేది టౌనుకేనని ఖచ్చితంగా తెలిసినా అడిగాడు కండక్టర్.

"కా నన్నా! 'మనసులు మారాలి' ఆటకి. రేపు ఎల్లిపోతుందంట. అంద్రూ శానా బాగుందంటే, సూద్దామని ..." కండక్టర్ వినిపించుకోకుండా ముందుకు వెళ్ళబోతూంటే ఆపి డబ్బు ఇచ్చాడు మోటోడు.

"[illegible] నోటుంటే ఇవ్వరా! బూనాము టిక్కెట్టుకి ఎది రూపాయల నోటిస్తే ఎలా? అసలే చిల్లర దొరకని రోజులు." విసుక్కున్నాడు కండక్టర్.

"లేదన్నా! ఉంటే లేనూ?"

"సరేలే! చిల్లర తరవాత ఇస్తా" నంటూ వెళ్ళిపోయాడు.

మళ్ళ వాడు తన కథ మొదలు పెట్టాడు. "మా ఊరు రెడ్డికి పెద్ద గొర్ల మందుంది. నేను, మా తాత కాస్తాం. మా రెడ్డి శానా మంచోడు. నాకు కర్చుబెట్టి పెండ్లి గూడా చేస్తా డంట. గొర్ల దొడ్డికి దగ్గరగా కాపరాన్కి పూరిల్లు కట్టిత్తాడంట. మా రెడ్డి పెండ్లాం లచ్చుమమ్మ తల్లి గూడా మా మంచిది. ఆ తల్లి సేతి రాగిబువ్వ, పెరుగు తిని ఇంత మనిసి నయిందాను. ఈ కతలేం గాని, సా! మా ఊరికి అబ్బు డబ్బుడు కుర్రుతోకయ్య వత్తాడు. ఒక నాడు నా సెయ్యి సూసి 'ఒరే, మోటోడా, నువ్వు గొప్పింట్లో పుట్టాల్సినోడివి! అదు దుట్టం లేదు గాని, లాకపోతే మారాజా కట్టు బతికేవోడివి' అని సెప్పాడు. నేను లచ్చాదికారి కొడుకు, సా! అదు దుట్టం కలిసొత్తే యాబొద్దయినా మా ఇంటికి నేను తప్పకుండా పోతా." చెప్పడం ముగించి ఎటో చూస్తూ కూర్చున్నాడు.

"సోగ కళ్ళు, సన్నని ముక్కు. పలచటి పెదాలు. శంఖం వంటి కంఠం. గుండ్రటి బుజాలు. పొడుగాటి చేతులు. ఎత్తయిన వక్షోజాలు. ముడతలు పడ్డ పొట్ట. సన్నని నడుము ..." ఎంత సేపటినుండి జరుగుతూందోగాని, అలవోకగా చెవిని సోకగానే ఉత్సాహాన్ని చంపుకోలేక వెను దిరిగి చూశాను. సీతాకోక చిలుక చీరను తాకీ తాకనట్టు ఎడమ చేతిని సీటు కానించి, కుడిచేతిలోని వార పత్రికను గుసగుసలాడుతున్నట్టు చదువుతున్నాడు ఉంగరాల జుట్టు యువకుడు, పచ్చగా మెరిసిపోయే ఆమె మెడను అప్పుడప్పుడు చూస్తూ.

చిలక ఏదో ఇంగ్లీషు పత్రికలో లీనమైపోయింది. ఇంతసేపూ అన్యమనస్కుడనైన నాకు ఇప్పుడిప్పుడే ఆమె అవయవాల్లో ఏదో ఒకటి నా మీద ఎక్కడో ఏమో పని చేస్తూందనిపించింది. ఒకమారు చిలక పచ్చని మెడవంక, ఆ మెడను తాకాలని ఉబలాటపడుతున్న ఉంగరాల జుట్టు యువకుని చేతి వ్రేళ్ళ వంక చూపు సారించి తక్కున తోరపు బొజ్జవైపు మరల్చాను. గార పళ్ళు బయట పెట్టి గాండ్రించినట్టు గురక పెడుతున్నాడు. ముఖం చూస్తే నిద్రపోతున్నాడనిపించడం లేదు. మూసిన రెప్పల లోంచి కనుగుడ్లు అటూ ఇటూ చలిస్తున్నాయి. ఉన్నట్టుండి అతని కుడి చేతి వైపు మళ్ళింది చూపు. పత్రిక క్రింద భాగం నుండి దూరి పసిడి పొట్ట ముడతల్ని తాకడానికి ప్రయత్నిస్తూందా చెయ్యి. వెంటనే గారపళ్ళ వైపు, బొజ్జ వైపు, మూతలుపడి చలించే కళ్ళ వైపు చూపులు చకచక తిప్పి నవ్వుకున్నాను.

ఉన్నట్టుండి నా చూపులు అలవోకగా కుడికాలు బూటు మీద పడ్డాయి! 'హాయ్... హాయ్ ... నిన్న కొన్న నిగనిగలాడే నల్లని కుడి బూటు బంగారపు రంగులో మెరిసిపోతూందే!' ఆశ్చర్యపోయింది మనసు. ఎడమకాలు బూటు నల్లగానే ఉంది మరి! 'హో, తెలిసెన్' అన్నది మనసు మళ్ళీ. 'ఆమె అవయవాల్లో ఒకటి ... ఏదో ... ఎక్కడో ...'

ఇంచుకసేపు కుడికాలు పచ్చబూటునే చూసి చటుక్కున వెనక్కి తిరిగాను. పాపం! తన కురుల్ని ఉంగరాల జుట్టు యువకుని తాలూకు పెదాలు సున్నితంగా ముద్దు పెట్టుకుంటున్నాయని గ్రహించిన సీతాకోక చిలుక తన పొట్ట క్రిందికి పత్రిక చేర్చి, ముసలి చేతికి స్వర్గసుఖాల్ని అందిస్తూ ముసిముసిగా నవ్వుకుంటూ ఆనందిస్తూంది. అంత ఆనందంలోనూ తన కుడికాలు నా బూటు కాలిని ముద్దుపెట్టుకోవడం మరిచి పోలేదు.

మెమ్మదిగా తుమ్మెదల బారు వంటి ఆమె కురుల్ని ముద్దుపెట్టుకున్నాడు. ఆమె మెడచుట్టూ చేతులు వేశాడు. 'డార్లింగ్! నా గుండెల్లో వేడి, నీ అధరాల్లో తడి ఆరిపోయేదాకా నేను నిన్ను వదిలిపెట్టను ..." మళ్ళీ గుసగుస మొదలయింది. బస్సునంతా ఒక మారు కలయజూచి మళ్ళీ చూపులు పత్రికలోకి జారబడ్డాయి. చేతి వేళ్ళుమాత్రం నున్నటి పచ్చటి మెడమీద — సీతాకోక చిలుక మెడ మీద నాట్యం చేస్తున్నాయి. ఆ వేళ్ళు ఇంకా ... ఇంకా ... నేను చూడలేక కళ్ళు మూసుకున్నాను.

"ఎక్స్ క్యూజ్ మీ!" పిలవడం, కాలిమీద గట్టిగా నొక్కడం ఒకేసారి జరిగాయి. ఉలికిపడి కళ్ళు తెరిచాను.

"మే ఐ నో యువర్ నేమ్?"

చెప్పాను.

"హాండ్సమ్!" నవ్వాను.

"ఐ లౌ యూ!" నవ్వలేకపోయాను. కాని, బోలెడు ఆశ్చర్యం.

"కెన్ యూ?"

"క్షమించాలి. నాకు కొత్తగా పెళ్ళయింది. పెళ్ళాం దగ్గరికే వెడుతున్నది." గొంతు తగ్గించి పలికాను.


"ఐ హేవ్ నో అబ్జెక్షన్. లెటజ్ ఎంజాయ్ దిస్ నైట్ ఇన్ ఎనీ లాడ్జింగ్!" గట్టిగా అరుద్దామనుకున్నాను. కాని, అరవలేక పోయాను.

"తాతా! కాసింత జరుక్కో. ఇరకాటంగా ఉండాది." నిద్రపటిస్తున్న తోరపు బొజ్జతో అంటున్నాడు మోటోడు. అంతలావు పొట్టతో వాణ్ణి పక్కకు నెట్టి కోపంగా చూసి, "బంగారం లాంటి నిద్ర పాడయింది గదరా, కుర్ర వెధవా!" అంటూ చెయ్యి వెనక్కి తీసి పొట్ట మీద పెట్టుకొని నా వైపు చూసి నవ్వి మళ్ళీ కళ్ళు మూసుకున్నాడు. వెంటనే కళ్ళు తెరిచి, "బాబూ, నేను నీ కంటికి తాతలా కనిపిస్తున్నాన్రా, బడుద్దాయ్!" అని సీతాకోక చిలుక వైపు

# ఉండవల్లి గుహాలు

మారుతున్న కాలాన్ని మారక వీక్షిస్తూ 'పాత'కి ప్రతీకలుగా చెక్కు చెదరకుండా నిలిచి ఉన్న ఉండవల్లి గుహాలు విజయవాడకి నాలుగు మైళ్ల దూరంలో ఉన్నాయి. నాలుగు అంతస్తులున్న ఈ గుహాల్లో అనంతశాయి పవ్వళిస్తున్న భంగిమతో ఒక పెద్ద శిల్పం ఉంది. అందువల్లనే దీన్ని 'అనంత శయన గుడి' అని పిలిచేవారట. ఇది క్రీ. శ. ఆరు, ఏడు శతాబ్దాలకి చెంది ఉండ వచ్చని అంచనా. ఇక్కడే 14వ శతాబ్దంలో పాలించిన రెడ్డిరాజుల శాసనం ఒకటుంది. ఈ శాసనం శాలివాహన శకం 1265లో అన్నారెడ్డి కుమారుడైన మాచమరెడ్డి ఉండవల్లి అనంతశాయికి అంగరంగ వైభోగాలకై ఇచ్చిన దానాలను పేర్కొం టూంది.

ఇంతేగాక ఇక్కడ కొన్ని పురాతన శిల్పా లున్నాయి. నృసింహస్వామి, కైలాస నాథుడు, విఘ్నేశ్వరుడు మొదలుగాగల ఈ శిల్పాలు ముచ్చటగా ఉంటాయి.



సి. శశిధర్

ఓ చూపు విసిరి చటుక్కున కళ్ళు మూసుకున్నాడు.

బస్సు ఇద్దరు ప్రయాణీకుల్ని దించేసి ముందుకు కదిలింది. చీకటి పడుతూంది. గమ్యస్థానం దగ్గరవుతూంది. చలిగాలి మరీ ఎక్కువయింది. మఫ్లర్ మరింత గట్టిగా బిగించి మరో సిగరెట్టు వెలిగించు కున్నాను.

"వాట్ హావ్ యు డిసైడెడ్ అబౌట్ మై రిక్వెస్ట్?" చెవికి దగ్గరగా వంగి నెమ్మదిగా అడిగింది సీతాకోకచిలుక.

"ఏమిటీ అసభ్యత?" గట్టిగా అడి గాను.

"గట్టిగా అరవకండి. అయినా, మీకు ఇంగ్లీషు రాదా?" ఇంగ్లీషులోనే.

"ఏం, తెలుగు చేదా? లేక గుట్టు రట్టవుతుందనా?" తెలుగులోనే.

ఇంతలో తోరపు బొజ్జ నటన చాలించి సర్దుకుని కూర్చున్నాడు. వెనక సీటులో ఇంతకు ముందున్న స్త్రీలు లేక పోవడం చూసి, భుజాలు ఎగరేసి, వెంటనే ఇబ్బంది ఫీలవుతూ నెమ్మదిగా వెళ్ళి కూర్చున్నాడు.

"అమ్మడూ! ఇక్కడ కూర్చుంటే నీకు ఇబ్బంది కాదు గదా? అక్కడ ఆ ముసలి వెధవ ఇటూ అటూ కదులుతూ మహా ఇబ్బంది పెట్టేస్తున్నాడు." గార పళ్ళు కనబడేలా ఇకిలించి నవ్వాడు. ఎవరు ఎవరిని ఇబ్బంది పెట్టేస్తున్నారో అమ్మ డికి కూడా తెలుసు. అయినా, అభ్యం తరం చెప్పలేదు. అలాగని కూర్చోమనీ చెప్పలేదు. ఏమీ మాట్లాడకుండా, ఎటో చూస్తూ కూర్చుంది — 'నన్ను అడిగే కూర్చున్నావా?' అన్నట్టు ముఖం చిట్లించి.

ఆ తరవాత చిలకను మాటల్లోకి దింపడానికి ప్రయత్నిస్తున్నాడు తోరపు బొజ్జ. అయిష్టంగా, ముక్తసరిగా, ఫెళ్ళు మని పుల్ల విరుపులా జవాబు లిస్తూం దామె, బిడ్డను వదిలించుకోవాలని. బిడ్డ వదిలేలా లేడు మరి!

"అన్నా! పిల్లర ఇవ్వావా? టౌనొచ్చే త్తాంది." కండక్టర్ నుద్దేశించి అడిగాడు మోటోడు. డబ్బు లెక్కపెట్టుకుని లెక్క సరిచూసుకుంటున్న కండక్టర్ "కాసేపు ఆగలేవూ? లెక్క తేలక చస్తు న్నాను" అని విసుక్కుంటూనే చిల్లర నోట్లు ఇచ్చాడు.

మోటోడు ప్రతి నోటునూ బాగా పరీక్షించి లెక్కపెట్టుకుంటూ ఒక నోటు తీసి, "అన్నా! ఈ ఐదు రూపాయ ల్నోటు శానా మెత్తగా ఉండాది. నడుంగ్గా తూటు కూడా ఉండాది. ఇంగో టేన్నా!" అని వినయంగా అడిగాడు.

"ఉండవోయ్! లెక్క తేలక నేను ఛస్తూంటే ... మధ్య నువ్వొకడివి." కసురుకున్నాడు కండక్టర్.

"మల్లా మర్చిపోతామన్నా! ఇంగో నోటు ఎంచేసీయన్నా" ప్రాధేయపడు తున్నాడు.

కండక్టర్ నోటు వంక చూసి, "నిజమే కదోయ్? ఇది చెల్లదే! ఎవరిచ్చా రబ్బా!" అని కాసేపు ఆలోచించి ఏమీ తోచక 'ఒకడు నన్ను మోసంచేస్తే, నేను మరొకణ్ణి మోసం చెయ్యక తప్పదు' అన్నట్టు చూసి, "తర్వాత చూద్దాం లేవోయ్" అంటూ విసుక్కున్నాడు. దిక్కు తోచని స్థితిలో ఏదో గొణు క్కుంటూ కూర్చున్నాడు మోటోడు.

"హోల్డాన్!" ఉన్నట్టుండి గట్టిగా అరిచాడు కండక్టర్. బస్సు ఒక్క కుదుపుతో ఆగిపోయింది. 'ఏమిటి? ఏమయింది?' అయోమయంగా అడుగు తున్నారు ప్రయాణీకులు. బస్సు ఓనర్ కండక్టర్ని కేకవేసి, "ఏమిటోయ్ హడా విడి?" అన్నాడు కోపంగా.

కండక్టర్ నీళ్ళు నమిలాడు. చేతులు పిసుక్కున్నాడు. తల గోక్కున్నాడు. భయపడుతూ, "వంద రూపాయల నోటు పొరపాటున ఎవరికో ఇచ్చేశాను, సార్!" అన్నాడు.

"అఘోరించలేకపోయావ్? ఎవరి కిచ్చావో కనుక్కో. రైట్, పోనీవోయ్!" డ్రైవర్ నుద్దేశించి హుకుం జారీచేశాడు. బస్సు కదిలింది.

కండక్టర్ అనుమానమున్న వాళ్లం దరి దగ్గరికీ వెళ్ళి ప్రాధేయపడుతున్నాడు. నెల జీతం కోత అంటున్నాడు. పెళ్లాం పిల్లల్ని పస్తు పడుకోబెట్టాలి అంటు న్నాడు. కాని, వచ్చ నోటు దాచుకున్న వ్యక్తి ఉలకలేదు, పలకలేదు.

"వ్వాట్ నాన్‌సెన్స్ యూ ఆర్ టాకింగ్?" కళ్లలో నిప్పులు కురిపిం చింది చిలక. కండక్టర్ కొక్కొర అయి ఉంటే భస్మమై పోయేవాడే. మిగిలింది నేను, మోటోడు. నిగనిగ మెరిసే నా కొత్త బూట్ల వంక చూసి బెదిరిపోయా డేమో? నన్ను అడగలేదు. మిగిలింది మోటోడు. నిలుచుకువచ్చాడు.

"నాకు తెల్దు. నువ్వే పెల్లని ఐయిదు రూపాయల్నోటు ఇచ్చిండావు. అమ్మ తచ్చిగా నాకు తెల్దన్నా!" ఆ కంపింతో

నూటికి నూరు పాళ్ల నిజాయితీ ధ్వనిస్తూంది ఎవరికైనా.

"నీ దొంగ వేషాలు నా దగ్గర కాదు. నీ దొంగ బతుక్కి అమ్మ సాక్షి కూడానా! అసలు నీ బతుక్కి అమ్మ ఉండి ఏడిస్తేగా? ఏ ముండ కని పారేసిందో!" నడుముకున్న బెల్టు తీసి గొడ్డును బాదినట్టు బాదేస్తున్నాడు. మోటోడు భరించలేక భోరున ఏడ్చేస్తున్నాడు. పాపం! బస్సు ఓనర్ పతివ్రత మెత్తని హృదయంలాగుంది. చూడలేక ముఖానికి చీర కొంగు అడ్డం పెట్టుకుంది. బస్సు ఓనర్ అస లేమీ జరగనట్టున్నాడు. బస్సులో మరో ప్రయాణికుడున్నట్టే లేదు. నా మనసు కళ్ళకు నీళ్ళు తెప్పించింది కాని, మరేమీ చేయించలేకపోయింది నాచేత. ఇదేమీ పట్టించుకోని బస్సు ముందుకు దూసుకు పోతూంది.

మోటోడి చేతి సంచీ లాక్కొని కింద కుప్పవోశాడు కండక్టర్. చల్ది మూట, చిన్న కాగితం పొట్లం, అద్దం ముక్క, విరిగిపోయిన దువ్వెన ఉన్నాయి. పొట్లం విప్పాడు కండక్టర్. అతని ముఖం తలుక్కున మెరిసింది. అందరికీ చూపించాడు. వంద రూపాయల నోటు, మడత పెట్టిన కొత్త రూపాయ నోటు. అందరూ బస్సులో మేమూ ఉన్నా మనిపించుకున్నారు. తోచిన రీతిన వాగేస్తున్నారు.

"తన్నండి వెధవని."

"పోలీసులకు అప్పగించండి."

"వేలెడు లేడు వెధవ."

"మొహం చూస్తే ఎంత అమాయకంగా కనిపిస్తాడూ!"

"అలాంటి వాళ్ళే ఇలాంటి పనులు చేసేది."

కండక్టర్ మోటోడి మొహం మీద తుపుక్కున ఉమిశాడు. "దొంగముండాకొడకా! రూపాయ నోటు పెట్టుకుని కూడా లేదంటావ్రా? ఆ అయిదు రూపాయల నోటుకూడా నువ్వే మార్చేసి ఉంటావు. ఏదో తెలిసిన వాడివి కాబట్టి బ్రదికిపోయావ్. లేకపోతే కటకటాల వెనక తోయించేవాణ్ని." విజయగర్వంతో వంద రూపాయల నోటు అందుకొని తన సీటు దగ్గరికి వెళ్ళిపోయాడు.

ఏదో చెప్పాలని విశ్వప్రయత్నం చేస్తున్నాడు మోటోడు. కాని, దుఃఖం కంఠాన్ని పూడ్చివేస్తూంది. నెమ్మదిగా నా వైపు తిరిగి అతి కష్టంమీద 'పెమాణంగా, సా! నాకు తెల్దు" అన్నాడు.

"పోరా, దొంగ వెధవా!" చీదరించుకున్నాను.

"ఇది, సా! ఈ లోటు సూసేకి కొత్తగానే ఉండాది. కాని, సా! ఇది. . . ఇది. . . సూడు, సా!" చూశాను. నా కళ్ళు తిరిగాయి. వెంటనే నీళ్ళు తిరిగాయి. పెన్నులో నొప్పి పుట్టింది. పొంగే దుఃఖాన్ని ఆపుకుంటూ ముఖానికి చేతులు అడ్డం పెట్టుకున్నాను.

"యూ ఆర్ వెరి సెన్సిటివ్. టేక్ ఇట్ ఈజీ!" భుజం మీద చెయ్యి పడింది.

"షటప్!" గట్టిగా అరిచాను. చటుక్కున చెయ్యి నా భుజాన్ని వదిలేసింది.

"అద్దరూపాయంత బొక్క, సా! ఒరో నాకు టోపీ ఏసిండారు. తెల్సిగూడా మోసం సేత్తే తప్పు గదా! ఈ లోటు సెల్లదు. అందక్కే రూపాయి లోటు లేదని సెప్పింది." వెక్కి వెక్కి ఏడుస్తున్నాడు.

వాణ్ని దగ్గరగా తీసుకున్నాను. చేతుల మీద బెల్టువాతలు కనిపించాయి. చొక్కా ఎత్తి చూసే ధైర్యం నాలో లేదు.

"మరి ఆ వంద రూపాయలు. . ."


గొణిగాను. మనసులో ఏదో మబ్బుతెర.

"నేను ఎబ్బుడు తొనుకొచ్చినా, తాతయ్య పెద్ద లోటిత్తాడు. నేను ఎండు మిరప్కాయ్లు కొనక్కపోతా. సందకాడ గొర్లమందని దొడ్లోకి తోల్నంక ఊర్లో ఎల్లల్లా దిరిగి అమ్ముకొంటాం. లాబ మొత్తం సదువుకుండే పిల్లోల్లకి పుత్తకాలూ అయ్యా కొనిత్తాం. . ." వాడు చెప్పుకుపోతున్నాడు.

నా కంటికి, "నీ పేరేమిటోయ్" అని మోటోడిని అడుగుతున్నప్పుడు పర్సులోంచి ఫెళఫెళ లాడే కొత్త నోట్ల మధ్యనుండి ఒక అయిదు రూపాయల నోటు— పాతది— తీసి కండక్టర్‌కి అందిస్తున్న ఉంగరాలజుట్టు యువకుడు, మళ్ళీ "ఆఁ. . .నీ పేరు ఏమిటన్నావ్?" అని ప్రశ్నిస్తున్నప్పుడు, కండక్టర్ సీతాకోకచిలుకకు అందించిన నోట్లలో పెద్ద సైజు పది రూపాయల నోట్ల మధ్య చిన్నసైజు వంద రూపాయల నోటు లెక్క పెట్టుకోకుండా గబుక్కున పర్సులో దాచుకున్న వైనం అప్పుడు పరాకుగా ఉండి సరిగా గమనించలేదేమో! మోటోడిమీదున్న అనుమానం తొలగిపోయాక, ఇప్పుడు ఆ దృశ్యం తెరమీద దృశ్యంలా స్పష్టమౌతూంది.

'ఇది అన్యాయం. మోసం. దగా. వంచన. అమాయకుడైన మోటోడికి అన్యాయం జరగనివ్వను!' గట్టిగా అరుద్దామని ప్రయత్నించాను. కాని, గొంతులో పచ్చి వెలగకాయలా అడ్డుపడింది మనసు.

"నువ్వెంత లీడింగ్ లాయర్‌వైనా, ఎంత జడ్జిగారి అల్లుడివైనా ఆధారాలు, సాక్ష్యాలు లేనిదే కేసు గెలవలేవు. అవతలవ్యక్తులు చదువుకున్నవాళ్ళు. నాగరికులు. సభ్య సమాజంలో చూడగానే మంచివాళ్ళనిపించేవాళ్ళు. సంపూర్ణమద్దతు లేకుండా ప్రవర్తిస్తే దెబ్బతిన్నట్టే తప్పదు." హెచ్చరించింది మనసు.



బస్సు స్టాండులో ఆగింది. అందరూ దిగిపోతున్నారు. సూట్‌కేస్ అందుకొని, సీతాకోకచిలుక వైపు కళ్ళు పెద్దవి చేసి చూశాడు, ఉంగరాలజుట్టు యువకుడు.

చిలక మెడమీద మన్నితంగా రాసుకుంటూ, కనురెప్పలు సగం మూసి, ఓరగా చూస్తూ, 'మీసాలైనా సరిగా మొలవని కుఱ్ఱనాగమ్మా! నీతో నాకు తెల్లవారుతుందా' అన్నట్టు వ్యంగ్యంగా నవ్వింది. చటుక్కున తల దించుకుని బస్సు దిగిపోయాడు ఉంగరాల జుట్టు యువకుడు.

"స్వీట్ జంటిల్‌మన్! ఆల్వేస్ వెల్‌కం టు యు!" ఒక విజిటింగ్ కార్డు నా కోటు జేబులో కుక్కి దిగిపోయింది చిలక.


రెండు చేతులూ ఎత్తి నమస్కరిస్తూ, "వత్తాను, సా! పొద్దుబోతే తొలాట తప్పిపోతాది" అన్నాడు మోటోడు. ఈ స్థితిలో వీడు సినిమాకు పోతాడా? ! ఆశ్చర్యం, అనుమానం—రెండూ కలిగాయి. ఒక్కసారి వాడి కళ్ళలోకి సూటిగా చూశాను. వంద రూపాయల నోటు పోగొట్టుకున్నందుకు గాని, బెల్టుదెబ్బలు తిన్నందుకుగాని వాడిలో ఏమాత్రం బాధ ఉన్నట్టు తోచడం లేదు, ఏ మూలనో దొంగతనం నెత్తిన రుద్దబడి ఘోరంగా అవమానించబడ్డానే అన్న బాధ తప్పితే!

సానుభూతి సూచకంగా వాడి భుజం తట్టి సాగనంపాను. సంచీ తీసుకుని బస్సు దిగి చుట్టూ చూశాను, నన్ను రిసీవ్ చేసుకోవడానికి ఎవరైనా వచ్చారేమోనని. ఎవరూ వచ్చినట్టు లేదు. రిక్షా కోసం బస్సు ముందు భాగానికి వెళ్ళి వింటున్నాను. ఒక రిక్షాలో తోరప్ప బొజ్జ, అతని పక్కన సీతాకోకచిలుక. అతను ఏదో అంటున్నాడు. ఆమె పకపక నవ్వేస్తూంది, అతని మెడలోని పులిగోళ్ళ గొలుసు సవరిస్తూ. బస్సులో అంత అసహ్యం ప్రదర్శించిన ఆమె! రిక్షా కనుమరుగయింది. జేబులోని విజిటింగ్ కార్డు తీసి కసిగా నేలకేసి కొట్టాను. ఆటో దొరికేటట్టు లేదు. టాక్సీలో పోదామని అడుగు ముందుకు వేయబోయాను. కాని, బస్సులోంచి బయటికి వినవస్తున్న మాటలు నా కాళ్లను కట్టేశాయి.

"మీరు ఎన్నయినా చెప్పండి, వాడు మన బాబే!"

"నేను మాత్రం కాదంటున్నానా?"

"వాణ్ని చూడడం ఇది మూడోసారి."



# అష్టావధానం

అవధానాలకు, అవధానులకు ఆంధ్ర దేశం జన్మభూమి! అవధానాలతో, కథాకాలక్షేపాలతో, కవితా మంజీర రవాలతో-తెలుగునాడు ఓ అని పలుకుతూ సాహితీ సామ్రాజ్యాన్ని ఏలింది. అప్పటికీ, ఇప్పటికీ, ఎప్పటికీ అవధాన ప్రక్రియ ఆంధ్ర జాతి సాహితీ స్వర్ణసింహాసనానికి రత్నకిరీటంగానే నిలిచింది! అలాగే కవితాభారతికి తెలుగు కవులు రత్న కంబళాలు పరుస్తూనే ఉన్నారు.

ఒక ఉత్తమ సాహితీ కార్యక్రమం మద్రాసు 'కళాసాగర్' ఆధ్వర్యంలో ఇటీవల ధర్మప్రకాశ్‌లో జరిగింది. విద్వాన్ విశ్వం అధ్యక్షతన శ్రీ నరాల రామారెడ్డి అష్టావధానం చేశారు. అవధాన ప్రదర్శనం చాలా కష్టంతో కూడినది. అవధాని శ్రీ రామారెడ్డి ఉద్దండులయిన పృచ్ఛకుల ప్రశ్నలకు తొణకకుండా, బెణకకుండా సమాధానాలు ఇచ్చి రసజ్ఞులయిన శ్రోతలను ఆనంద పరిచారు.

వేదపఠనంతో, పూర్ణకుంభంతో, మేళతాళాలతో అవధానిని, పృచ్ఛకులను, అధ్యక్షుని ఆహ్వానించి వేదిక మీదకు తోడ్కొని వెళ్లారు.

కార్యదర్శి శ్రీ ఎమ్. ఎ. సుభాన్ స్వాగతం పలికారు. శ్రీ జి. ఎన్. భూషణ్ కవిపరిచయం చేశారు.

విద్వాన్ విశ్వం మాట్లాడుతూ అవధానం పుట్టుపూర్వోత్తరాలు, అందలి విశేషాలు వివరించారు.

పృచ్ఛకులుగా శ్రీయుతులు పిలకా గణపతిశాస్త్రి, యాగిజాం పద్మనాభ స్వామి, సి. చిన్నికృష్ణయ్య, చల్లా రాధాకృష్ణశర్మ, ఎమ్. ఎస్. రెడ్డి, కె. గోపాల్, ఎల్లోరా, కుమారి జి. లలిత వ్యవహరించారు.

## కవి సమ్మేళనం

అనంతరం విద్వాన్ విశ్వం అధ్యక్షతలో కవిసమ్మేళనం జరిగింది.

శ్రీయుతులు ఆచార్య ఆత్రేయ, కొసరాజు, ఎమ్. ఎస్. రెడ్డి, పిలకా గణపతిశాస్త్రి, ఎల్లోరా కవితాగానం చేశారు.

విద్వాన్ విశ్వం అధ్యక్షస్థానం నుంచి మాట్లాడుతూ కవితాప్రక్రియలకు చెందిన అన్ని రంగాలవారిని మరింత మందిని ఆహ్వానించి ఉంటే బాగుండు నన్నారు.

ప్రసిద్ధ నటీమణి శ్రీమతి భానుమతీ రామకృష్ణ ప్రధాన అతిథిగా పాల్గొన్నారు.

'కళాసాగర్' అధ్యక్షులు డాక్టర్ సి. ముద్దుకృష్ణారెడ్డి సంస్థ పక్షాన అవధానిని నూటపదహారు రూపాయలతో, కాశ్మీరు శాలువతో సన్మానించారు.

పృచ్ఛకులనూ, కవులనూ కాశ్మీర్ శాలువంతో సత్కరించారు. ★

---

"ఔను."

"ఇంటికి తెచ్చుకుందాం."

"చూసినప్పుడల్లా తెచ్చుకుందామని పోరుతూనే ఉన్నావు."

"ఆ కండక్టర్ వెధవ బెల్టుతో బాబును బాదేస్తూంటే. . . ఏ ముండ కని పారేసిందో అని అంటూంటే. . ." సన్నగా ఏడుపు.

"పెళ్లి కాకుండా ఎందుకు కన్నావ్?"

"దానికి జవాబు మీరే చెప్పాలి."

". . . . . ."

"ఛీ! మీది కసాయిగుండె." కోపం, దుఃఖం.

"అట్టే వాగకు. ఇప్పుడు మనం వాణ్ణి తెచ్చుకుంటే, లోకానికి మూకుడు మూయగలమా? మనం సంఘంలో అనామకులమా? లే, ఇంటికి పోదాం."

'మనుషులు మారాలి' పిక్చర్ ప్రదర్శించబడుతున్న థియేటర్ దగ్గరికి ఎలా చేరుకున్నానో నా కేమాత్రం ఊహ కందడం లేదు. మోటోడు టిక్కెట్టు కొంటున్నాడు. పిలిచాను. వాడు ఆశ్చర్యంగా చూశాడు

"నీ తల్లితండ్రుల్ని చూపిస్తాను రావోయ్!" అన్నాను.

"నాకు తెల్సు, సా!" అన్నాడు ఏ ప్రత్యేకతా లేకుండా.

చెవులు నన్ను మోసగిస్తున్నాయా? అసలు వీడు మోటోడేనా? కళ్లు నన్ను మోసగించడం లేదు కదా?

"అంతేకాదు, సా! నేనుకూడా అల్లకు తెల్సని నాకు తెల్సు. అయితే, సా. . ." వాడు చెప్పి ముగించాడు. శిలాప్రతిమలా నిలుచుండిపోయి విన్నాను. వాడి మాటల్లోని సారాంశ మిది:

అష్టకష్టాలూ పడి నవ మాసాలూ మోసి కన్నబిడ్డను, పెంచి పెద్ద చేసి ప్రయోజకుణ్ణి చెయ్యాలని ప్రతి తల్లి తండ్రులకూ ఉంటుంది. రక్తం పంచుకుని పుట్టిన బిడ్డను తమ ప్రతిబింబాన్ని ప్రేమాభిమానాలు చంపుకొని దూరం చేసుకున్నారంటే, ఎంత బలవత్తరమైన కారణాలు లేకపోతే అలా చేస్తారు? ఎవరికైనా సరే, అనివార్యమైనప్పుడు అనుభవించక తప్పదు. తనకు మాత్రం తన తల్లితండ్రుల పట్ల ఈషణ్మాత్రమైనా కోపం లేదు. పైగా కొడుకుకు దూరంగా జీవిస్తున్న వారి దుస్థితికి జాలితో బాధపడుతున్నాడు. కాలం ఎల్లప్పుడూ ఒకలాగే ఉంటుందా? తప్పకుండా కలిసొస్తుంది. ఆ నాడు తనని తప్పకుండా వెదుక్కుంటూ వస్తారు. కాదని తనే తొందరపడితే ఆ కుటుంబం గౌరవ మర్యాదల్ని, సుఖశాంతుల్ని తనే చేజేతులా సర్వనాశనం చేసినట్టవుతుంది. కన్నవారిని సుఖపెట్టలేకపోయినా, కనీసం వారి సుఖానికి అడ్డు తగలకుండా ఉండడం కొడుకు కనీస కర్తవ్యం.

"మోటోడా!" భోరుమని ఏడ్చేశాను.

చదువు, సంస్కారం ఉండికూడా— ఒక అమాయకుడిని, దరిద్రుణ్ణి మోసం చెయ్యరాదని, వయసుకు మించిన స్త్రీతో కోరరాని కోరికలు కోరరాదని తెలిసి తెలిసి తప్పులు చేసిన మూర్ఖుడు ఉంగరాల జుట్టు యువకుడు—

పతివ్రతామతల్లులకు పుట్టినిల్లయిన భారతదేశంలో, పాపభీతి లేకుండా డబ్బు కోసం వ్యభిచారం, దొంగతనం, మోసం చేస్తున్న అవినీతిపరురాలు సీతాకోకచిలుక—

అరవై ఏళ్లు పైబడినా చింత చచ్చినా పులుపు చావక, శృంగారమే జీవిత సర్వస్వంగా భావించి జీవించే చిదంబరుగు తోరపుబొజ్జ!

న్యాయాన్యాయ విచక్షణాజ్ఞాన రహితుడై, ఏ ఎండ కా గొడుగు పట్టే అవకాశవాది, నికృష్టుడు బస్సు కండక్టర్!

సంఘంలో గౌరవప్రతిష్ఠల కోసం, రక్తం పంచుకుని పుట్టిన కొడుకును విస్మరించి నంగనాచి జీవితం గడుపుతున్న బస్సు ఓనరు దంపతులు!

న్యాయవాదినై ఉండికూడా అన్యాయాలను కళ్లారా చూస్తూ, అసమర్థతను గుండెల్లో నింపుకొని ఆత్మవంచన గావించుకొంటూ, న్యాయానికి సంకెళ్లు తొడుగుతున్న డేంజరస్ ఫెలో నేను!

సంఘంలో పెద్దమనుషులం. గౌరవ నీయులం. నాగరికులం. మరి మోటోడు? ★